క్లుప్తంగా

సీనియర్ అసిస్టెంట్‌కు ఆత్మీయ వీడ్కోలు



అరుణదేవిని సన్మానిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో, ఏవో, ఈవోపీఆర్డీ

హుకుంపేట: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలానికి బదిలీపై వెళ్తున్న పి.అరుణదేవికి ఎంపీపీ కూడా రాజుబాబు, ఎంపీడీవో వెంకటరావు, మండల అధికారులు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ నేపథ్యంలో పుష్ప గుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇక్కడ ఆమె విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో పని చేసేవారని ప్రశంసించారు. ఈవోపీఆర్డీ అప్పలరాజు, ఏవో నగేష్, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

కొయ్యూరు ఏపీఎంగా గాంధీ ప్రసాద్



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సీసీలు, సిబ్బంది

కొయ్యూరు: స్థానిక ఏపీఎం శ్రీనివాస్‌కు అనకాపల్లి జిల్లా పాయకరావుపేటకు బదిలీ అయింది. ఏడాదిన్నర క్రితం ఇక్కడ ఏపీఎంగా చేరిన ఆయనకు తాజాగా బదిలీ కావడంతో వీవోలు, సీసీలు గురువారం సన్మానం చేశారు. ఈ ప్రాంతంలో పనిచేయడం చాలా ఆనందంగా ఉందని సన్మాన గ్రహీత తెలిపారు. అతని స్థానంలో సీనియర్ సీసీ గాంధీ ప్రసాద్ నియమితులయ్యారు.

బాధిత కుటుంబానికి రూ.5 వేల సాయం



బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న దృశ్యం

గంగవరం: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తల్లీబిడ్డ మడకం వరలక్ష్మి, రేవంత్ వైద్య ఖర్చుల నిమిత్తం గంగవరం మండల పాస్టర్ల అసోసియేషన్ సభ్యులు గురువారం రూ.5 వేల సాయం అందించారు. బుధవారం గంగవరం శివారులో గాయపడి రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆముదాలబంధ గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బిత్తరి సంతోష్, వైస్ ప్రెసిడెంట్ బాబూరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అమూల్య, ప్రసాద్‌బాబు పరామర్శించారు. మాజీ సర్పంచ్ కుంజం వెంకటేశ్వర్లు, నీలాద్రి లక్ష్మి సమక్షంలో ఆర్థిక సాయం చేశారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పు

- ఎంపీపీ శెట్టి నీలవేణి



వంటపాత్రలను పంపిణీ చేసిన ఎంపీపీ శెట్టి నీలవేణి, ఏటీడబ్ల్యూవో, ఎంఈవో

అనంతగిరి: విద్యా వ్యవస్థలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమూల మార్పు తీసుకువచ్చారని ఎంపీపీ శెట్టి నీలవేణి తెలిపారు. స్థానిక ఎమ్మార్సీలో 160 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ప్రభుత్వం అందజేసిన వంటపాత్రలను ఏటీడబ్ల్యూవో కూడ వెంకటరమణ, ఎంఈవో బాలాజీలతో కలిసి ఆమె మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు - నేడుతో పాఠశాలలకు తీర్చిదిద్దడమే కాకుండా అన్ని సౌకర్యాలు కల్పించి, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేశారన్నారు. ఉపాధ్యాయులు నగేష్, పడాల్ పాల్గొన్నారు.

అమృత కలశానికి ప్రత్యేక పూజలు

అనంతగిరి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద అమృత కలశానికి ఎంపీపీ శెట్టి నీలవేణి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని 24 పంచాయతీల్లో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సేకరించిన మట్టిని అమృత కలశంలో వేసి ఈ పూజలు చేశారు. ఎంపీడీవో శ్రీహర్షిత్, ఏపీవో అర్జున్, నాయుడు పాల్గొన్నారు.



కొయ్యూరు: వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



దుంబ్రిగుడ: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించిన అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



గూడెంకొత్తవీధి: ఆహార పదార్థాలను రుచి చూస్తున్న జెడ్పీటీసీ తదితరులు



రాజవొమ్మంగి: దూసరపాములో శిబిరానికి వచ్చిన రోగులు



రాజవొమ్మంగి: దూసరపాములో పౌష్టికాహార స్టాళ్లను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

జగనన్న ఆరోగ్య సురక్ష చరిత్రాత్మకం

- సర్వే ఆధారంగా గుర్తించిన రోగులకు మెరుగైన వైద్యం
- సురక్ష వైద్య శిబిరాలను సందర్శించిన పాడేరు, అరకు ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ

కొయ్యూరు: జగనన్న ఆరోగ్య సురక్ష చరిత్రాత్మకమైనదని పాడేరు ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి అన్నారు. ఎందరో రోగులకు దీని మూలంగా మేలు కలుగుతుందన్నారు. కొండగోకిరిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె గురువారం సందర్శించారు. వైద్యులతో మాట్లాడారు. సరైన సమయంలో వైద్యం అందకపోవడంతోపాటు రక్తహీనత మూలంగా మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. వాటిని అరికట్టేందుకు ఈ కార్యక్రమం కీలకంగా మారిందన్నారు. గిరిజనులకు వైద్యం అత్యంత సమస్యాత్మకమైనదన్నారు. దీనిపై ఎప్పట్నుంచో పోరాటాలు చేస్తున్నా సాధ్యం కాలేదన్నారు. సురక్ష ద్వారా దీనికి పరిష్కారం దొరికిందన్నారు. గతంలో వైద్యం అందకపోవడంతో ఆరోగ్య రక్షణకు హెల్త్ ఎమర్జెన్సీలను అమలు చేసిన ఘటనలు ఉన్నాయన్నారు. జిల్లాలో ప్రతీ పీహెచ్‌సీలోను ఇద్దరు వైద్యులను నియమించి అన్ని రకాలుగా సేవలు అందిస్తున్నారన్నారు. ఈ శిబిరాలకు ముందు ఇంటింటా సర్వే చేయడంతో వందలాది మందికి మేలు జరిగిందన్నారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని విశాఖకు పంపిస్తారన్నారు. ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలు, పార్టీ మండలాధ్యక్షుడు జల్లి బాబులు, సచివాలయ కన్వీనర్ బండి సుధాకర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, ఎంపీటీసీలు బిడిజన అప్పారావు, సద్దా మల్లేశ్వరి, ట్రైకార్ డైరెక్టర్ సుమర్ల సత్యవతి, సర్పంచ్‌లు చంద్రరావు, కోడా రాజుబాబు, నేతలు శేఖర్, గంగాధర్, సావిత్రి, రాజు పాల్గొన్నారు.



పెదబయలు: కుంతుర్లలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

జి.మాడుగుల: వంతాల గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షవైద్య శిబిరాన్ని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రారంభించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. 900మంది రోగులకు వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు పద్మ, ఐసరం హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

దుంబ్రిగుడ: అందరు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గుంటగన్నెల పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి పంచాయతీలో వైద్య సిబ్బంది జల్లెడ పట్టి చివరికి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుని, మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. తొలుత వైద్య శిబిరాన్ని పరిశీలించి, రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు శెట్టి గోపాల్, వైస్ ఎంపీపీలు ఆనందరావు, లలిత, ఎంపీటీసీలు పద్మ, విజయ, సీనియర్ నాయకులు సింహాచలం, గణపతి, లీలారాణి, ఎంపీడీవో ఉషారాణి, వైద్యులు ప్రేమ, రాంబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హుకుంపేట: మాట్లాడుతున్న ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం



గూడెంకొత్తవీధి: వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న వైద్యులు

అనంతగిరి: మండలంలోని బొర్రా పంచాయతీలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్యాధికారులు గిరిజనులకు వైద్య సేవలందించారు. ఎంపీపీ శెట్టి నీలవేణి పాల్గొని వైద్య సేవలను పర్యవేక్షించారు. ఎంపీడీవో శ్రీహర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: సంకాడలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం విజయవంతమైంది. 350 మందికి గైనిక్, చిల్డ్రన్ వైద్య నిపుణులు లీలా మాధురి, బి.వి కాస్, ఆప్తాలమిస్టు వి. సుమతి, పెదవలస వైద్యులు కోమలి, పృథ్వీషా, సప్తర్ల వైద్యుడు ప్రసన్నకుమార్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ కిముడు శివరత్నం, పార్టీ మండలాధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ పర్యవేక్షించారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీలు లోతా దేముడు, సప్పగెడ్డ ఆనంద్, సర్పంచ్ నాగులమ్మ, మండల కన్వీనర్ పోతురాజు కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ పాల్గొన్నారు.



కూనవరం: వెంకటాయపాలెంలో ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలిస్తున్న నాయకులు అధికారులు

రాజవొమ్మంగి: దూసరపాములో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 272 మందికి ఉచిత వైద్య సేవలందాయి. గైనకాలజిస్ట్ ఎస్. తేజశ్విని గర్భిణులను, బాలింతలను పరీక్షించారు. నలుగురిని రిఫర్ చేశారు. డాక్టర్ జె. సుధాకర్ (ఎంఎస్), డాక్టర్ ఎస్. లిఖిత, జి. సుష్మ వైద్య సేవలందించారు. సర్పంచ్ చీడి శివ, ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి శింగిరెడ్డి రామకృష్ణ, నాయకులు మురళీకృష్ణ, సత్యనారాయణ, పరంజ్యోతి రాజు, రాంబాబు, నాగేశ్వర్రావు, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ యాదగిరీశ్వర్రావు, స్టేట్ అబ్జర్వర్/డీఎల్‌డీవో కోటేశ్వరరావు వైద్య శిబిరాన్ని పరిశీలించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్, 104 వాహనం డీఈవో శ్రీనివాస్, హెచ్వీ రమాబాయి, ఎంటీఎస్ సోమరాజు పాల్గొన్నారు.

పెదబయలు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలల్లో అందరికీ మెరుగైన వైద్యం అందుతుందని ఎంపీడీవో ఎల్. పూర్ణయ్య, జెడ్పీటీసీ కూడ బొంజుబాబు అన్నారు. గురువారం కుంతుర్ల పంచాయతీలో వైద్య శిబిరంలో 451 మందికి వైద్య నిపుణులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. 32 మందిక శస్త్ర చికిత్సల నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రి, కేజీహెచ్‌కు రిఫరల్ చేశారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రతీ కుటుంబానికి ఆరోగ్య భరోసా కల్పిస్తున్నారన్నారు. మాజీ ఎంపీపీ సల్లంగి ఉమామహేశ్వరరావు, కుంతుర్ల, పెదకోడాపల్లి ఎంపీటీసీలు కోరాబు జ్యోతి, అప్పారావు, ఎంఈవో పుష్ప, ఆర్ఐ సింహాచలం పాల్గొన్నారు.

హుకుంపేట: మఠంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం ప్రారంభించారు. ఈ శిబిరంలో 515 మందికి వైద్య సేవలందించారు. ఎంపీడీవో వెంకటరావు, వైద్యాధికారులు ఆనుషా, శివమణి, ప్రశాంత్, గాయత్రి, సర్పంచ్ మఠం శాంతికుమారి, కార్యదర్శి అశోక్, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కూనవరం: పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎంపీపీ పాయం రంగమ్మ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్ అన్నారు. సర్పంచ్ సోందే ముత్తమ్మ అధ్యక్షతన వెంకటాయపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వారు పరిశీలించారు. కూనవరం పీహెచ్‌సీ వైద్యాధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 300 మంది రోగులకు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ కె.అనసూయ, వైద్యాధికారులు రాజీవ్ శ్రీనివాసమూర్తి, బాలు ఇంటి పూర్ణానందం, సోందే పాపారావు, దివాకర్, నవీన్, ఎంపీటీసీ మడకం నాగరాణి పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

చింతపల్లి: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ కోరాబు అనూషాదేవి అన్నారు. స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాల-1 ఆవరణలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం నిర్వహించారు. 700 మంది గిరిజనులు వైద్య పరీక్షలకు హాజరయ్యారు. శిబిరానికి హాజరైన గర్భిణులకు ఎంపీపీ ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు దురియా పుష్పలత, తహసీల్దార్ లచ్చాపాత్రుడు, డాక్టర్ మరియమ్మ, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ఎంపీపీ అనూషా దేవి

పంచాయతీల్లో సమస్యలపై ఎంపీకి వినతి



ఎంపీతో సర్పంచ్, నేతలు

సీలేరు/గూడెంకొత్తవీధి: పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అరకు ఎంపీ గొడ్డేటి మాధవిని పలువురు నాయకులు కోరారు. సీలేరు పంచాయతీ సర్పంచ్ దుర్గో, నాయకులు వెంకట్రావు, గణేష్, బుజ్జి, దారకొండ సర్పంచ్ రాజు, ఎంపీటీసీ మాడి రామన్న, బీసీ సెల్ మండలాధ్యక్షుడు బుజ్జి, గుమ్మిరేవుల సర్పంచ్ కమలమ్మ, పెదవలస సర్పంచ్ కృష్ణారావు వేర్వేరుగా కలిసి గురువారం వినతి పత్రాలు అందజేశారు. సీసీరోడ్లు, కళ్యాణ మండపం, బస్సు షెల్టర్లు, అంబులెన్స్‌లను ఎంపీ నిధుల నుంచి ఇవ్వాలని కోరారు. దానికి ఆమె సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని దావనాపల్లి సర్పంచ్ రామకృష్ణ అన్నారు.

ఆవు ప్రాణం కాపాడిన వాట్సాప్ సమాచారం

సీలేరు: వాట్సాప్ సమాచారంతో ఆవు ప్రాణాన్ని కాపాడారు. ఏపీజెన్‌కో ఉద్యోగుల కాలనీలో సెప్టిక్ ట్యాంకులో ఆవు ప్రమాదవశాత్తు పడిపోయింది. కుళాయి నీటిని వదిలేందుకు వెళ్లిన కాంట్రాక్ట్ ఉద్యోగి చూసి జెన్‌కో ఏఈఈ సురేష్ కుమార్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన స్థానిక వాట్సాప్ గ్రూపులో పోస్టు చేశారు. దీనిపై పలువురు స్పందించి తాడు సహాయంతో ఆవును బయటకు తీసి ప్రాణాలు కాపాడారు. ఫోర్‌మెన్ బుట్టు, కాంట్రాక్ట్ కార్మికులు, స్థానికులు కలిసి బయటకు తీశారు.



సెప్టిక్ ట్యాంకు నుంచి ఆవుని బయటకు తీస్తున్న స్థానికులు

సాగునీరు విడుదల చేయాలంటూ రైతుల ధర్నా



ధర్నా చేస్తున్న రైతులు

రాజవొమ్మంగి: అప్పలరాజుపేట అటవీ ప్రాంతంలో వట్టిగెడ్డ రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదల చేయాలని ఆయకట్టు రైతులు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. వట్టిగెడ్డ రిజర్వాయర్ నుంచి ఐదు గ్రామాల్లోని రెండు వేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉందన్నారు. కాలువ పూర్తి స్థాయిలో వదలకపోవడం వల్ల ఆయకట్టు శివారు పొలాలకు నీరందడం లేదని వాపోయారు. ఐటీడీఏ పీవో, మైనర్ ఇరిగేషన్ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

షిర్డీసాయి మందిరం వద్ద అన్నదానం



రాజవొమ్మంగి: స్థానిక షిర్డీసాయిబాబా వారి మందిరం వద్ద గురువారం భారీ అన్నదానం జరిగింది. భక్తులు ఇచ్చిన విరాళాలతో ప్రతి గురువారం ఇక్కడ 22 సంవత్సరాలుగా పేదల కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భవానీ మాల ధరించిన వారు, చుట్టుపక్కల నుంచి వచ్చిన సాయి భక్తులు భజనలు చేశారు. దీంతో ఆలయం వద్ద ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

సుపరిపాలనను ఆశీర్వదించండి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



వంతాల గ్రామంలో లబ్ధిదారునికి బ్రోచర్ అందిస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



రంగిలిసింగిలో సమస్యలను తెలుసుకుంటున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

జి.మాడుగుల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు మేలు చేసేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తున్నారని మరోసారి ప్రజలంతా అండగా నిలవాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం వంతాల పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె 120 గడపలను సందర్శించి ప్రజల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో సంక్షేమ పథకాలు రూపంలో ప్రతి గడపకూ అందిన సహాయాన్ని గణాంకాలతో సహా వివరించారు. స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ తనను నమ్మి అధికారమిచ్చిన ప్రజలకు రాజకీయాలకు అతీతంగా మంచి చేయడమే జగనన్నకు తెలుసన్నారు. ఇచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలను మోసం చేయటం చంద్రబాబుకు తెలిసిన విద్యని దుయ్యబట్టారు. వైస్ ఎంపీపీ కె. సత్యనారాయణ, ఎంపీటీసీలు మత్స్యరాస విజయకుమారి, గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్‌లు సురభంగి రామకృష్ణ, కిముడు రాంబాబు, సీదరి కొండబాబు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సుర్మని మత్స్యకొండం నాయుడు, సచివాలయ మండల కన్వీనర్ ఎల్ కళ్యాణం, ఎగ్జిక్యూటివ్ నెంబరు అంద్రయ్య, సచివాలయ కన్వీనర్ సూర్యప్రకాష్‌నాయుడు, నాయకులు చిట్టిబాబు, గంగంరాజు ఛత్రపతి, చినమత్స్యకొండబాబు, దేముళ్లనాయుడు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించేందుకే గడప గడపకు

దుంబ్రిగుడ: ప్రజా సమస్యలను పరిష్కరించడానికే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దు రంగిలిసింగి పంచాయతీలో గురువారం ఆయన ఇంటింటికీ తిరిగారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 112 గడపలకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల ప్రాంత సమస్యలను తెలుసుకునేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టారన్నారు. ఎటువంటి సమస్యలున్నా నేరుగా తమ దృష్టికి తీసుకొస్తే, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ఇచ్చిన హామీలను అమలు చేశామన్నారు. వీటిని గుర్తించి రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, మాజీ జెడ్పీటీసీలు శ్రీరాములు, కృష్ణారావు, పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు, లలిత, బీసీ సెల్ లీగల్ జిల్లా అధ్యక్షుడు మురళీ, మాజీ జెడ్పీటీసీలు శ్రీరాములు, కృష్ణారావు, పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు శాంతి, ఎంపీటీసీలు విజయ, పద్మ, రామారావు, సర్పంచ్‌లు లక్ష్మి, నాగేశ్వరరావు, రామూర్తి, మండల మాజీ అధ్యక్షుడు శెట్టి గోపాల్, ఉపాధ్యక్షులు జగ్గునాయుడు, గణపతి, లీలారాణి, సంజీవరావు, వినోద్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మొద్దు, గ్రామ సచివాయ సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని డిమాండ్

మారేడుమిల్లి: సత్యసాయి మంచినీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి 18 నెలల పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన సీఐటీయూ మండల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో దాదాపు 150 గ్రామాలకు తాగునీటిని అందిస్తున్న సత్యసాయి మంచినీటి పథకం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందులో పని చేస్తున్న కార్మికులకు జీతాలు లేక అల్లాడిపోతున్నారన్నారు. తక్షణమే వారి బకాయిలను విడుదల చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

అతిథి ఉపన్యాసంతో మరింత జ్ఞానం

అరకులోయ టౌన్: చరిత్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్‌కుమార్ నాయక్ అధ్యక్షోపన్యాసం చేశారు. అతిథి ఉపన్యాసం వల్ల నిత్యం మనం విని పొందే జ్ఞానంతోపాటు సంబంధిత విషయాల పట్ల మరింత అవగాహన పెంపొందించుకోవచ్చన్నారు. అతిథిగా హాజరైన ఎస్.కోటకు చెందిన గెస్ట్ లెక్చరర్ జి.సురేష్ ఆధునిక భారతదేశంలో చరిత్ర, ప్రాముఖ్యత అనే అంశం గురించి వివరించారు. ఆయన్ను అధ్యాపకులు, విద్యార్థులు దుశ్శాలువాతో సత్కరించారు. అధ్యాపకులు నాగరాజు, విజయలక్ష్మి, కె. పుష్పరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.



గెస్ట్ లెక్చరర్ సురేష్‌ను సత్కరిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

నర్సీపట్నం: మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారి సహకారంతో రోటరీ క్లబ్ వారు శ్రీవాసవీ కళ్యాణ మండపంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రముఖ వ్యాపారి జె.బంగార్రాజు, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మహేష్, శ్రీనివాసరావు, ట్రెజరర్ కొండలరాయుడు, వెలగా నారాయణరావు, వినాయక పెదబాబు ప్రారంభించారు. ఇటీవల కాలంలో అనేక మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని క్లబ్ అధ్యక్షుడు మహేష్ పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధికి వైద్యం ఖరీదుతో కూడిందన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం క్యాన్సర్ వ్యాధి వైద్య నిపుణులు ఉమాశంకర్, గైకాలజిస్టు సుభద్ర, బీడీఎస్ రమ్య, ఎంబీబీఎస్ డాక్టర్ సౌజన్య క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 150 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ ఉమాశంకర్ మాట్లాడుతూ పుండు మానకపోవడం, బరుగు తగ్గడం, రొమ్ములో కణితి, మరెక్కడైనా కణితులు రావడం, విడవకుండా వచ్చే దగ్గు, మూత్రంలో మార్పు, ఆకలి లేకపోవడం, అధిక రక్తహీనత, తగ్గని జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.